బీజేపీకి అధిక ఓట్లు వచ్చేలా కృషిచేయాలి



బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

కాచిగూడ: పోలింగ్ బూత్‌లో బీజేపీకి అత్యధిక ఓట్లు వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన ఆర్యవైశ్య సమావేశానికి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి బూత్‌లో బీజేపీకి అత్యధిక ఓట్లు వస్తే నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని ఆయన అన్నారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో బీజేపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు చీకోటి ప్రవీణ్ కుమార్, వీరెల్లి చంద్రశేఖర్, రమేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

కవాడిగూడ: గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పు చేశామని ప్రజలు అనుకుంటున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు కొత్తబజార్, కామునికంత, కిందిబస్తీ, ఎల్‌బీనగర్, కోదండరెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని అన్నారు. కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, ఎన్‌డి సాయికృష్ణ, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

'అమలు కానీ హామీలను మేనిఫెస్టోలో చేర్చుతున్నారు'



కార్యక్రమలో మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ.భీమేశ్వర్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాజకీయ పార్టీలు అమలు కానీ హామీలను మేనిఫెస్టోలో చేర్చుతున్నారని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ.భీమేశ్వర్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమేశ్వర్ మాట్లాడుతూ ఉచితాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. మేనిఫెస్టోలో అన్ని ఉచితాలు అంటూ ఊదర గొడుతూ ఓట్లను దండుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో రీసర్చ్ స్కాలర్ ఆదిత్య ఉంద్రూ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, ప్రొఫెసర్ ఏ.రామచంద్రయ్య, ఆనంద్‌కుమార్, రాజా, జగన్మోహన్‌రావు, మమత, విజయలక్ష్మి, రజనీ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీజేపీకి ఓటెయ్యండి

నల్లకుంట: ప్రధాని మోదీ సారథ్యంలో దేశం ఎన్నో విజయాలు సాధించిందని, ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసేలా మోదీ చేశారని నల్లకుంట మాజీ కార్పొరేటర్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్‌జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వనం రమేష్ అన్నారు. వనం రమేష్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోక్ సభ అభ్యర్థి జి.కిషన్ రెడ్డికి మద్దతుగా ఆదివారం నల్లకుంటలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ నంబర్ 10లో ఇంటింటికి తిరుగుతూ కేంద్రంలో ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. బీజేపీ నాయకులు వనం మాలతి, కె. నిఖిల్, వీరన్న, కె.రమ, బాలయ్య, కె.డి. రాహుల్ సింగ్, కె. యేసు తదితరులు పాల్గొన్నారు.



నల్లకుంటలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ వనం రమేష్

కొత్త సాంస్కృతిక సంస్థలు ఆవిర్భవించాలి



కార్యక్రమంలో త్రినాథరావు, శ్రీనివాస్‌నాయుడు

చిక్కడపల్లి: కొత్త సాంస్కృతిక సంస్థలు ఆవిర్భవించాలని ఎస్‌బీఐ మాజీ ఏజీఎం సీహెచ్ త్రినాథరావు అన్నారు. త్యాగరాయగానసభలో ఆదివారం ప్రముఖ గాయకుడు శ్రీనివాస్‌నాయుడు పర్యవేక్షణలో జయకృష్ణ ఆర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా సంస్థ లోగోను ఆవిష్కరించి సంస్థను ప్రారంభించిన త్రినాథరావు మాట్లాడుతూ కొత్త సంస్థలు పుట్టుకురావడంవల్ల నూతన గాయనీగాయకులకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుత, రామకృష్ణ, రామకృష్ణ, శైలజ, స్వర్ణ, జ్యోతి, నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోతో ఆత్మరక్షణ

ముషీరాబాద్: తైక్వాండో క్రీడలు ఆత్మరక్షణకు దోహదపడుతాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్ రాంనగర్ సెయింట్ పాయిస్ స్కూల్ ప్రాంగణంలో ఇంటర్ స్కూల్ గ్రేటర్ హైదరాబాద్ తైక్వాండో ఓపెన్ ఛాంపియన్ షిప్ క్రీడాపోటీలను సంస్థ కార్యదర్శి బి.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముఠా గోపాల్ పాల్గొని మాట్లాడుతూ పట్టుదల, దీక్షతో సాధన చేసే సాధించలేనిది ఏమీ ఉండదన్నారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ వైస్ చైర్మన్ బి.శంకర్‌లూక్, ముఠా జైసింహ పాల్గొన్నారు.



తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

మోదీతోనే దేశాభివృద్ధి

ముషీరాబాద్: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మరోసారి గెలిస్తేనే దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ అన్నారు. ఆదివారం కిషన్‌రెడ్డికి మద్దతుగా గంగపుత్ర కాలనీ, కళాధర్‌నగర్, కుమ్మరి సంఘం వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముషీరాబాద్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కిషన్‌రెడ్డి నిధులు మంజూరు చేశారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. బీజేపీ నాయకులు ఎం.నవీన్‌గౌడ్, జి.ఎస్.ఆరి, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సుప్రియనవీన్‌గౌడ్

'ముదిరాజ్‌లను బీసీ ఏ లో కలుపుతామనడం సరికాదు'

పంజగుట్ట: సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజ్‌లను బీసీ ఏ లో కలుపుతామని ప్రకటించడం సబబు కాదని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం, బీసీ ఏ గ్రూపు లోని 57 కులాల ప్రతినిధులు అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గడప శ్రీహరి, నగర అధ్యక్షుడు చాట్ల సదానంద్, నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ బాగయ్య, బీసీ ఏ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎం.ఎస్.నరహరి, కార్యదర్శి ముత్యాల నర్సింహులు మాట్లాడారు. నాగర్ కర్నూల్ జిల్లా నారాయణపేట ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి బీసీ డీ లో ఉన్న ముదిరాజ్‌లను బీసీ ఏ లో కలుపుతానని ప్రకటించడం బాధాకరమన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఈ అంశాన్ని ఎలా మాట్లాడతారని, అది ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో కోర్టు ధిక్కరణకు పాల్పడడం సరికాదన్నారు. సీఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే బీసీఏ లోని 57 కులాలు, రాష్ట్రంలో 18 శాతం జనాభా ఉన్నామని అందరం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తామని హెచ్చరించారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉధృత పోరాటం



ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఉపాధ్యక్షురాలు అరుణ

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ

ముషీరాబాద్: బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ అన్నారు. మార్క్స్‌భవన్‌లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార్యదర్శి వై.గీతతో కలిసి ఆమె మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రభుత్వం దేశంలో 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమలు మూతపడి కార్మికులు బజారునపడి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువైయ్యారన్నారు. కోర్టు తీర్పులను పక్కపెట్టి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మికు చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికులను కట్టుబానిసలుగా చేసే కుట్రకు ఒడిగట్టిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేసిందన్నారు. మణెమ్మ, సరోజ, ప్రమీల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేడు నండూరి రామకృష్ణమాచార్య జయంతి సభ

చిక్కడపల్లి: ఈ నెల 29న మహాకవి డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్య 104వ జయంతి మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సాగర్‌రావు, డాక్టర్ ఆచార్య ఫణీంద్రలు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఖజానా శాఖ ఉప సంచాలకులు జి.వసుంధర ముఖ్య అతిథిగా హాజరై ప్రముఖ రచయిత, ఆధ్యాత్మిక ప్రవచనకర్త వీఎస్ఆర్ మూర్తికి డాక్టర్ నండూరి రామ కృష్ణమాచార్య పురస్కారాన్ని అందజేసి సత్కరిస్తానన్నారు.

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం



ఫ్రెషర్స్ డే వేడుకలో మాట్లాడుతున్న సరోజావివేక్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విద్యార్థులు చదువులో రాణిస్తూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కాకా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ జి.సరోజవివేక్ ఆకాంక్షించారు. బాగ్‌లింగంపల్లిలోని కాలేజ్‌లో ఎంబీఏ స్టూడెంట్స్ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్స్టిట్యూషన్స్ జాయింట్ సెక్రటరీ పీవీ రమణకుమార్‌తో కలిసి సరోజావివేక్ పాల్గొని మాట్లాడుతూ విద్యతోనే కుటుంబం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుదని ఆవిషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రహించాలన్నారు.

'మోదీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు'

కవాడిగూడ: మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మూడోసారి గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని దోమలగూడ మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం దోమలగూడ అడ్వకేట్స్ కాలనీలో విలేకరులతో మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఎన్నికుట్రలు పన్నినా దేశ ప్రజలంతా బీజేపీ, మోదీ వెంటే ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సరోజిని క్రికెట్ అకాడమిలో నాయిని నర్సింహారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో వీఎస్‌టీ వర్కర్స్‌కు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కంపెనీ తరపున నాలుగు జట్లు పాల్గొనగా షిఫ్ట్ నెంబర్ 3 విజేతగా నిలిచింది. రన్నర్‌గా కామన్ షిఫ్ట్ గెలుపొందింది. టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి వి.శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ ప్రభాకర్, బాబి, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో సంతృప్తి

లిబర్టీ: సేవా కార్యక్రమాలతో సంతృప్తి లభిస్తుందని మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. భారతీయ ధార్మిక సేవా సమితి జాతీయ అధ్యక్షుడు కేవీఎస్ శర్మకు దార్మిక సేవా సామ్రాట్ అవార్డును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం పని చేసిన వారు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కేవీఎస్ శర్మ మాట్లాడుతూ సమాజం, పేదల ఆర్థికాభివృద్ధి, సంక్షేమం కోసం పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి



టీపీఎఫ్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కాసీం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశంలో మనువాద పాసిజాన్ని ఓడించడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రొఫెసర్ కాసీం అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఎఫ్) ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కాసీం మాట్లాడుతూ రాజ్యాంగ స్వయం ప్రతిపత్తిలో పని చేయాల్సిన రాజ్యాంగ బద్ధ సంస్థలను నరేంద్రమోదీ, అమిత్‌షాలు నిర్వీర్యం చేసి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రజల న్యాయమైన డిమాండ్లను మౌలిక వసతులను నేరవేర్చలేని ఈ కేంద్ర ఫాసిస్టు పాలకులకు ప్రజలు బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో టీపీఎఫ్ కన్వీనర్ దాచబోని నాగభూషణం, పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తాం



ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

చిక్కడపలి: సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికీ బీజేపీలో భాగంగా డివిజన్‌లోని బూత్‌నెంబర్ 132లో ఆదివారం కో ఆర్డినేటర్, కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. బీజేపీ పార్లమెంటు నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, బూత్ అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యం

ముషీరాబాద్: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కేవలం బీజేపీతోనే సాధ్యమని మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ మైనార్టీ మోర్చా పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి షబానా మోమిన్ వెల్లడించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె ప్రచారాన్ని చేపట్టారు. ఇంద్రానగర్, తాజానగర్, భోలక్‌పూర్ తదితరప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహంకాళి జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఓబీసీల అభ్యున్నతికి బీజేపీ కృషి



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ తదితరులు

అంబర్‌పేట: కేంద్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని బీజేపీ ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం శివం రోడ్డులో జరిగిన గౌడ సంఘాల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశంలో ఓబీసీల అభ్యున్నతికి బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంద న్నారు. ఓబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్‌గౌడ్, బీజేపీ నాయకులు రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తా



ప్రచారం చేస్తున్న పద్మారావుగౌడ్

సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు

చిలకలగూడ: సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యధిక మెజార్టీతో విజయం అందించారు, ఎంపీగా అవకాశం కల్పిస్తే రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు అన్నారు. ఆదివారం సాయంత్రం సీతాఫల్‌మండి డివిజన్ చిలకలగూడ, వెంకటేశ్వర నగర్, బడే మసీదులేన్, లైఫ్‌స్ప్రింగ్ హాస్పిటల్, శ్రీనివాసనగర్, మహ్మద్ గూడ, షాబాద్‌గూడ, రెడ్‌క్రాస్ ఆస్పత్రి, నామాలగుండు తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ సభ్యునిగా అవకాశం కల్పిస్తే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లోను అగ్రగామిగా నిలబెడతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడికి వెళ్లినా స్పందన లభిస్తుందని అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో పద్మారావుకు స్థానికులు హారతులు ఇచ్చి, పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజుసాగర్, నాయకులు రామేశ్వరగౌడ్, కరాటే రాజు, శేఖర్, శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

రక్షించిన పోలీసులు

రాంగోపాల్ పేట్: కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన సెక్రటేరియేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. అత్తాపూర్ కు చెందిన ఓ మహిళ (33)కు వివాహమై 8 ఏళ్లు అవుతోంది. సంతానం కలగకపోవడంతో అత్తింటి వేధింపులు ఎక్కువయ్యాయి. రోజు రోజుకు వేధింపులు ఎక్కువవడంతో మనోవేదనకు గురవుతూ వచ్చింది. ఆదివారం మధ్యాహ్నం సెక్రటేరియేట్ నార్త్ ఈస్ట్ గేట్ ఎదురుగా హుస్సేన్ సాగర్ జలాశయాల్లో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించింది. సెక్రటేరియట్ గేటు వద్ద విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ అశోక్ ను అప్రమత్తం చేయగా, అశోక్ వెంటనే ఆ మహిళను కాపాడి సెక్రటేరియేట్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కుటుంబ సభ్యులను రప్పించి ఆ మహిళతో పాటు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే..



ఆర్‌బీఐ క్వార్టర్స్‌లో ఎ్నకల ప్రచారం చేస్తున్న ముఠా జైసింహా, రాకేష్

చిక్కడపల్లి: ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇస్తున్నారని, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఆదివారం గాంధీనగర్ డివిజన్ ఆర్‌బీఐ క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో ముఠా జైసింహా ప్రచారం చేశారు. గాంధీనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాకేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్నికలపరిశీలకుడు శివాముదిరాజ్, నాయకులు ముఠానరేశ్, ముఠా శివసింహం పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయం ఆర్చ్ ప్రారంభం



ఆర్చ్ ప్రారంభోత్సవ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు

నల్లకుంట: నల్లకుంట డివిజన్ న్యూ ఇందిరానగర్‌లో గల నల్ల పోచమ్మ ఆలయం ఎదురుగా నూతనంగా ఆర్చ్ (కమాన్) నిర్మించారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆర్చ్ వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని నూతనంగా నిర్మించిన ఆర్చ్‌ను ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

ఆలయ అర్చకుడికి సన్మానం



బుగ్గాలక్ష్మీపతిశర్మను సన్మానిస్తున్న ఈవో, ఆలయ సిబ్బంది

చిక్కడపల్లి: స్వయంభూ ఆలయం చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం పునర్‌నిర్మాణంలో ఆలయ అర్చకులు పాత్ర ఎంతో గొప్పదని ఆలయ ఈవో మాచర్ల దేవనాథం అన్నారు. ఆలయ ప్రముఖ అర్చకులు బుగ్గా లక్ష్మీపతిశర్మ విదేశాల పర్యటన సందర్భంగా ఆదివారం ఆయనను ఆలయంలో సన్మానించారు. లక్షలాదిరూపాయలు వెచ్చించి ఆలయం పునర్‌నిర్మాణం చేయడంలో అర్చకులు ఎంతో కృషి చేసారని ముఖ్యంగా లక్ష్మీపతిశర్మ కృషి అమోఘమన్నారు. ఆలయ సిబ్బంది ఆచారి, పావని, నర్సింగరావు, శివ పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేయాలి



అంబర్‌పేట ఫ్లైఓవర్ వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అంబర్‌పేట: అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని నివారించాలంటూ కాంగ్రెస్ నేతలు ధర్నా చేశారు. ఆదివారం ఫ్లైఓవర్ వద్ద ధర్నా చేపట్టి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యంతోనే ఫ్లైఓవర్ నిర్మాణంలో జాప్యం జరుగుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో యూత్ కాంగ్రెస్ నాయకులు కోటం అనిల్‌కుమార్, రావుల సుధాకర్, రాజ్‌కిరణ్, కోట్ల కిరణ్, భరత్, శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ బెల్టుల ప్రదానం



విద్యార్థులకు గ్రేడింగ్ బెల్టులు ప్రదానం చేస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్

కాచిగూడ: జీవీఆర్ కరాటే అకాడమిలో ఆదివారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ఉత్తీర్ణులైన 48 మంది విద్యార్థులకు కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ కరాటే కలర్ బెల్టులు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. కాచిగూడలోని అకాడమిలో జరిగిన ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి, ఖరీం, సుభాష్, అమృతరెడ్డి, గణసంతోషిణి, యోగిని, షైనీ, అనగా, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని యాచకుడి మృతి

నల్లకుంట: గుర్తు తెలియని యాచకుడు మృతి చెంది సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై జె.శ్రీనివాస్ తెలిపిన మేరకు.. విద్యానగర్ మెయిన్ ఓడ్డులో గల ద్వారకా టిఫిన్స్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై శనివారం ఉదయం ఓ గుర్తు తెలియని యాచకుడు (45-50) అపస్మాకర స్థితిలో పడి ఉన్నాడు. స్థానికంగా నివాసముండే రాంపాల్ దేవ్‌డా తట్టిలేపేందుకు ప్రయత్నించాడు. అతనిలో ఎలాంటి చలనం లేకపోవడంతో నల్లకుంట పోలీసులకు సమాచారమందించారు. శవ పంచనామ నిర్వహించి మృత దేహాన్ని గాంధీ మార్చురీకీ తరలించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



కాచిగూడ: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన మేరకు.. గుర్తుతెలియని వ్యక్తి (65) డబిల్‌పురా - మలక్‌పేట రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.